క్లుప్తంగా

ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణ పనులు పరిశీలన



పరిశీలిస్తున్న సీఐటీయూ నాయకులు

గోదావరిఖని: మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) పనులను సీఐటీయూ నాయకులు బుధవారం పరిశీలించారు. ప్లాంట్ వద్దకు వెళ్లి పనితీరును తెలుసుకున్నారు. సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలోని మురుగునీరు అంతా గోదావరినదిలో కలిసి నీరంతా కలుషితం అవుతోందన్నారు. తిరిగి అదేనీరు కార్మిక కుటుంబాలకు సరఫరా అవుతోందన్నారు. కార్మికులు వారి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలవుతున్నారని, స్వచ్ఛమైన తాగునీరు కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరారు. నాయకులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, ఆసరి మహేశ్, దాసరి సురేశ్, అనబోయిన శంకర్, సానం రవి, ఈద వెంకటేశ్వర్లు, పెరుమళ్ల శ్రీనివాస్, తిప్పారపు రాజు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

కాల్వశ్రీరాంపూర్: ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, మాజీ జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. చాలా మంది రైతులు బోనస్ ప్రకటనతో సన్నవడ్లు పండించారని, రైతులను నిరాశకు గురి చేయకుండా ఈ విషయమై ప్రభుత్వం నుంచి స్పష్టత ఇవ్వాలని తహసీల్దార్ పుల్లూరి జగదీశ్వర్‌రావుకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. వైస్ ఎంపీపీ శిరీష, నాయకులు శ్రీనివాస్, ఆడెపు రాజు, కొల్లూరి రాయమల్లు, దేవయ్య, చందు, కుమార్‌యాదవ్, సదానందం, రవి, సతీశ్, ఖదీర్ పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..



సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని శాస్త్రీనగర్ విద్యుత్ స్తంభంతోపాటు ట్రాన్స్‌ఫార్మర్‌కు పిచ్చిమొక్కలు పెరగడంతో ప్రమాదకరంగా మారింది. దీనిపై ఈనెల 4న సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో విద్యుత్ అధికారులు స్పందించి పిచ్చిమొక్కలు తొలగించారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

మంథని: విద్యార్థులు ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని షీటీం ఇన్‌చార్జి ఎస్‌ఐ లావణ్య తెలిపారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం షీటీం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో అత్యాశకు పోయి మోసపోవద్దని, సైబర్ నేరగాళ్లు అనేక మార్గాల ద్వారా మోసం చేసేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. మహిళల రక్షణ కోసం షీటీంలు పని చేస్తున్నాయని, జన సమీకరణ ప్రాంతాలు, కాలేజీల వద్ద నిత్యం షీటీంల నిఘా ఉంటుందని పేర్కొన్నారు. షీటీం సభ్యులు మౌనిక, స్నేహలత, సురేశ్, కళాశాల ప్రిన్సిపాల్ సలీం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవయవదానానికి ముందుకు రావాలి



సంస్మరణ సభలో శ్రవణ్‌కుమార్

కాల్వశ్రీరాంపూర్: ప్రతీ ఒక్కరు అవయవదానానికి ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ కోరారు. మండలంలోని గంగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఈద రాజమ్మ ఇటీవల మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలు దానం చేశారు. కాగా ఫౌండేషన్ నేతృత్వంలో బుధవారం సంస్మరణ సభ నిర్వహించారు. భర్త సత్యనారాయణరెడ్డి, కుమారుడు రఘోత్తంరెడ్డి, కూతురు మాధవికి ధృవీకరణ పత్రం అందించారు. ఈ సందర్భంగా రాజమ్మ ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి భీష్మాచారి, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, ప్యాక్స్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ చైర్మన్ జిన్న రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచులు మల్లారెడ్డి, రాంచంద్రం, సతీశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు క్యాతం మల్లేశం పాల్గొన్నారు.



గోదావరిఖని: నివాళి అర్పిస్తున్న చందర్



కోల్‌సిటీ: నివాళి అర్పిస్తున్న కమిషనర్ అరుణశ్రీ



పెద్దపల్లిరూరల్: నివాళి అర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్, సిబ్బంది



సుల్తానాబాద్: నివాళి అర్పిస్తున్న నాయకులు



రామగుండం: పూలమాల వేస్తున్న తహసీల్దార్



యైటింక్లయిన్‌కాలనీ: నివాళి అర్పిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి

గోదావరిఖని/పెద్దపల్లిరూరల్/కోల్‌సిటీ/సుల్తానాబాద్/రామగుండం/కాల్వశ్రీరాంపూర్/జూలపల్లి/ఎలిగేడు/కాల్వశ్రీరాంపూర్/కమాన్‌పూర్/ఓదెల/ముత్తారం/యైటింక్లయిన్‌కాలనీ/గోదావరిఖనిటౌన్: ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన స్వర్గీయ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి జిల్లావ్యాప్తంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ కృషి చిరస్మరణీయమైనదని గుర్తు చేసుకున్నారు.



కమాన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల డీసీఎం వ్యాన్ల అడ్డా ప్రాంతంలో ఓ చెట్టు మోడువారి (ఎండిపోయి) ఏ క్షణాన ఎవరిపై పడుతుందో అన్నట్టుగా ఉంది. ఈమార్గంలో తహసీల్దార్, ఎంపీడీవో, జిల్లా పరిషత్ ఆఫీసులకు, రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులే కాకుండా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు భయం భయంగా రాకపోకలు సాగిస్తున్నారు. మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని పట్టణానికి చెందిన బాబురావు తెలిపారు. ఇప్పటికైనా మోడువారిన చెట్టును తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు.



వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

కార్మిక సమస్యల పరిష్కారానికి మళ్లీ పర్యటిస్తా



మాట్లాడుతున్న రాంచందర్‌రావు

జ్యోతినగర్: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు మరోసారి పర్యటిస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. స్థానిక ప్రయివేట్ హోటల్‌లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల పంపిణీ పేరుతో రూ.కోట్లు దుర్వినియోగం అయిందని ఆరోపించారు. ఈ సందర్భంగా పలు కుల సంఘాలు, పార్టీ నాయకులు ఆయనను సన్మానించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, మాజీ ఎంపీ వెంకటేశ్ నేత, నాయకులు ఎస్.కుమార్, కర్రె సంజీవరెడ్డి, గోమాస శ్రీనివాస్, హనుమంతుగౌడ్, క్యాతం వెంకటరమణ, జక్కుల నరహరి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ: దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం పోరాడుతోంది సీపీఐ మాత్రమేనని పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ కత్తుల కొమురయ్య భవన్‌లో బుధవారం కమాన్‌పూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీపీఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఈనెల 19 నుంచి 22 వరకు నిర్వహించనున్న సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ముందుగా సీపీఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సదానందం మొదటిసారి కాలనీకి వచ్చిన సందర్భంగా నాయకులు ఆయనను సన్మానించారు. సీపీఐ మండల కార్యదర్శి రాజారత్నం, ప్రకాశ్, రవీందర్, శ్యాంసన్, సాంబశివరావు, అన్నారావు, రాజయ్య, వెంకటేశ్, సంపత్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లెవెల్ క్రాసింగ్ గేట్‌కు మరమ్మతుతో ఇబ్బంది



మరమ్మతు పనులు చేస్తున్న సిబ్బంది

ఓదెల: కాజీపేట్ నుంచి బల్హార్షా సెక్షన్ల మధ్యలోని మండలంలోని పొత్కపల్లి రైల్వేస్టేషన్ సమీపంలోని లెవెల్ క్రాసింగ్ గేట్ మరమ్మతు పనులతో బుధవారం ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. సుల్తానాబాద్ నుంచి జమ్మికుంటకు బస్సుల్లో వెళ్లే ప్రయాణికులు అవస్థలు పడ్డారు.

జంతర్‌మంతర్ ధర్నాకు తరలిన స్థానిక నాయకులు



ఎంపీతో డీఆర్‌యూసీసీ ప్రతినిధి, నాయకులు

రామగుండం: బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని కోరుతూ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఛలో ఢిల్లీకి కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు. ఇందులో భాగంగానే బుధవారం ఢిల్లీ జంతర్‌మంతర్ ధర్నాలో పెద్దపల్లి ఎంపీ సభ్యుడు గడ్డం వంశీకృష్ణతో కలిసి డీఆర్‌యూసీసీ ప్రతినిధి అనుమాస శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్ మృతికి సంతాపం

రామగుండం: ఎన్నికలకు ముందు పాలకుర్తి మండలానికి బదిలీపై వచ్చిన తహసీల్దార్ జ్యోతి మంగళవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతిచెందడం బాధాకరమని రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు తూము రవీందర్‌పటేల్ అన్నారు. బుధవారం అంతర్గాం తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఆయనతో కలిసి సిబ్బంది స్వర్గీయ జ్యోతికి సంతాపం ప్రకటించారు.

కలకత్తా రజతోత్సవ సభకు తరలిన ప్రతినిధులు

పెద్దపల్లిరూరల్: జాతీయ విద్యావిధానం 2020పై ఈనెల 8, 9, 10వ తేదీల్లో కలకత్తాలో జరిగే రజతోత్సవ సభకు ఎస్టీఎఫ్ఐ (స్కూల్ టీచర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా), రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌ల ఆధ్వర్యంలో రాష్ట్రం నుంచి 37 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని మహాసభ ప్రతినిధి గోల్కొండ శ్రీధర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచి కలకత్తాకు బయల్దేరినట్లు వారు చెప్పారు.

ఢిల్లీకి బయల్దేరిన సింగరేణి బీసీ నాయకులు

గోదావరిఖని: సింగరేణి బీసీ అసోసియేషన్ నాయకులు బుధవారం ఢిల్లీలో జరిగే ధర్నాకు బయలుదేరి వెళ్లారు. వర్కింగ్ ప్రెసిడెంట్ దీటి చంద్రమౌళి, నాయకులు పెంచాల తిరుపతి, కోల శ్రీనివాస్, దేవ శ్రీనివాస్, నాగెల్లి సాంబయ్య, నూనె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సంఘీభావ కార్యక్రమాల్లో పాల్గొనాలి

సుల్తానాబాద్: అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా క్యూబాకు సంఘీభావంగా ఆగస్టు 2 నుంచి 10వ తేదీ వరకు జరిగే సంఘీభావ కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. పట్టణంలో బుధవారం కరపత్రాలు విడుదల చేశారు. క్యూబాకు మద్దతుగా ప్రజాస్వామ్యవాదులు అమెరికా అహంకారానికి వ్యతిరేకంగా నినాదించాలని సూచించారు. జిల్లాలోని అన్ని రంగాల ఉద్యోగ, కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 7న చేసే క్యూబా సంఘీభావ నిధికి విరాళాలు ఇచ్చి సహకరించాలని కోరారు. సీఐటీయూ సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, రైస్‌మిల్ గుమస్తాల యూనియన్ అధ్యక్షుడు మాతంగి రాజమల్లు, రవీందర్, ఎల్లయ్య, సంజీవ్, శంకర్, రమేశ్, మల్లేశ్, నరేశ్, స్వామి, రాజు, మొండయ్య, యాదగిరి, మహేందర్, రాజేశం, ప్రభాకర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• రోడ్డుపై కేజ్‌వీల్స్‌తో నడిపితే జరిమానా

జూలపల్లి: మండలంలోని తారురోడ్లపై ట్రాక్టర్ కేజ్‌వీల్స్ నడిపితే జరిమానా తప్పదని తహసీల్దారు స్వర్ణ అన్నారు. మండలంలోని పెద్దాపూర్ శివారులో రోడ్డుపై బొజ్జ నవీన్ కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్ నడుపుతుండగా పోలీసులు పట్టుకుని తహసీల్దారు కార్యాలయానికి అప్పగించారు. దీంతో ట్రాక్టర్ యజమానికి రూ.5వేల జరిమానా విధించారు.

• ఉచిత వైద్య శిబిరం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ శ్రీవాణి పాఠశాలలో మెడికవర్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ లోకేష్ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం 120మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వైద్యులు పేర్కొన్నారు. మెడికవర్ ఆసుపత్రి వైద్య సిబ్బంది కిరణ్, రాజశేఖర్, కరుణాకర్, హరీశ్, రమేశ్, పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు.

• ధూళికట్టలో సుష్మాస్వరాజ్ వర్ధంతి

ఎలిగేడు: మండలంలోని ధూళికట్టలో ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన కేంద్రమాజీ మంత్రి, పద్మవిభూషణ్ సుష్మాస్వరాజ్ వర్ధంతి బుధవారం బీజేపీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పార్టీ నాయకులు కొక్కిరాల దామోదర్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, భూసారపు తిలక్‌గౌడ్, మెండ సాగర్, చొదరి తిరుపతియాదవ్, భూసారపు మహేశ్‌గౌడ్, రంగు నవీన్ పాల్గొన్నారు.

• బోర్‌వెల్ ఏర్పాటు

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం ముస్త్యాలలోని బీసీకాలనీలో ఉన్న బోర్‌వెల్ మోటార్ పూర్తిగా పాడయింది. తాగునీటి సమస్య ఉందని కాలనీవాసులు గ్రామ మాజీ సర్పంచ్ లావణ్యకు తెలిపారు. స్పందించిన ఆమె ఒక బోర్‌వెల్ మోటార్ కొని బుధవారం సిబ్బందితో అమర్చారు.

• ఇసుక డంపు సీజ్

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని గంగారంలో అనుమతి లేకుండా నిల్వ చేసిన ఇసుక డంపును బుధవారం బ్లూకోల్ట్స్ పోలీసులు సీజ్ చేశారు. తదుపరి చర్యల కోసం తహసీల్దార్ పుల్లూరి జగదీశ్వర్‌రావుకు సమాచారం ఇచ్చినట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

• గీత కార్మికులకు సేఫ్టీమోకుల కిట్ల పంపిణీ

ఓదెల: ఓదెల రేణుక ఎల్లమ్మగుడి ఆవరణలో గీత కార్మికులకు సేఫ్టీమోకుల కిట్లను గీతకార్మికుల సంఘం అధ్యక్షుడు నాగపూరి రవిగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, ట్రైనర్స్ జాగిరి అంజిగౌడ్, వెంకటేశ్‌గౌడ్, సభ్యులు పాల్గొన్నారు.

• సీజ్ చేసిన ఇసుకకు నేడు వేలం

ధర్మారం: సీజ్ చేసిన ఇసుకకు మండలంలోని సాయంపేట గ్రామపంచాయితీ కార్యాలయంలో గురువారం వేలం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ ఉదయ్‌కుమార్ తెలిపారు. గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిల్వ చేసిన దాదాపు 15 ట్రిప్పుల ఇసుకను బుధవారం సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. నిల్వను సీజ్ చేసి ఉన్నతాధికారుల అనుమతితో గురువారం గ్రామస్తుల సమక్షంలో వేలం వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

• రైల్వే కాంట్రాక్టు కార్మికులకు హక్కులు అమలు చేయాలి

రామగుండం/జ్యోతినగర్: రామగుండం రైల్వేస్టేషన్‌లోని ఆర్‌ఓహెచ్ షెడ్‌తో పాటు హౌస్ కీపింగ్ విభాగాల్లో శ్రీబాలాజీ ఇంజనీరింగ్ ఎంటర్ ప్రైజెస్, ధనలక్ష్మి ఇంజనీరింగ్ ఎంటర్ ప్రైజెస్ సంస్థల్లో దశాబ్దాలకు పైబడి కాంట్రాక్టు కార్మికులుగా కొనసాగుతున్న కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు అమలు చేయాలని కోరారు. ఈ మేరకు బుధవారం రైల్వే కార్మికులతో కలిసి అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు సీఐటీయూ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. రైల్వే కాంట్రాక్టు క్యాజువల్ అండ్ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) డిపో కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, భిక్షపతి, రైల్వే యూనియన్ ఉపాధ్యక్షుడు ఎండీ.యాసిన్, కె.తిరుపతి, సరళ, ప్రదీప్, రాధ, సతీశ్, శ్రావణ్ ఉన్నారు.


• జయశంకర్ సార్, గద్దర్‌కు నివాళి

రామగుండం: ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి, గుమ్మడి విఠల్‌రావు (గద్దర్) వర్ధంతి పురస్కరించుకొని బుధవారం అంతర్గాం జంక్షన్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాడ నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు గోసిక తిరుపతి, రాజు, మాజీ సర్పంచులు రాజేశ్, సతీశ్, పెంటకోట శివ, గాదం శివ, మధు, రాజు, రవి, భూమేశ్, శేఖర్, రాజేందర్ పాల్గొన్నారు.

• క్యూబాపై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలి

జ్యోతినగర్: క్యూబాపై అమెరికా విధిస్తున్న ఆంక్షలు ఎత్తివేయాలని సీఐటీయూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు లేబర్ గేట్ రోడ్‌లో క్యూబాపై ఆంక్షలు ఎత్తివేయాలని బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనెల 10 వరకు క్యూబా సంఘీభావ నిధి సేకరణలో ఆర్థిక సహకారం అందించాలని కోరారు. దండ రాఘవరెడ్డి, రాజ్‌కుమార్, వెంకన్న, శ్రీనివాస్, వెంకటేశం, భూమయ్య, శ్రీనివాస్, భాస్కర్, చంద్రమౌళి, కనుకయ్య, సంపత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పురాతన విగ్రహాలకు ఆలయం నిర్మించాలి



పాలకుర్తి: మండల పరిధిలోని పుట్నూర్ గ్రామ శివారులో కండి వద్ద పురాతన దేవతామూర్తుల విగ్రహాలకు స్థానికులు బుధవారం పూజలు నిర్వహించారు. పాలకుర్తి–అంతర్గాం రెండు మండలాల పరిధిలోని గ్రామాలను కలిపేలా పుట్నూర్ గ్రామ శివారులో కండి వద్ద గల గుట్టను చీల్చి అంతర్గాం మండల పరిధిలోని గ్రామాలను కలుపుతూ పదేళ్ల క్రితం రహదారి నిర్మించారు. రహదారి నిర్మాణ సమయంలో జరిపిన తవ్వకాల్లో వినాయకుడు, శివలింగం, నందీశ్వరుడు, కాలభైరవుడు దేవతామూర్తుల పురాతన విగ్రహాలు బయటపడ్డాయి. స్థానికులు ఒకచోట చేర్చి పూజలు చేశారు. శ్రావణమాసం కావడంతో ప్రజలు విగ్రహాలకు పూజలు చేస్తున్నారు. ఆలయం నిర్మించి విగ్రహాలను ప్రతిష్ఠించాలని స్థానికులు కోరుతున్నారు.

సింగరేణి వార్తలు

రక్షణపై పూర్తిస్థాయిలో దృష్టిసారించాలి



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

గోదావరిఖని: రక్షణపై పూర్తిస్థాయిలో దృష్టిసారించి ప్రమాదాల్లేని సింగరేణిగా తీర్చిదిద్దాలని సింగరేణి ఆపరేషన్స్ డైరెక్టర్ ఎల్వీ సూర్యనారాయణ, డీఎంఎస్ ఎన్.నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం ఆర్జీ–2 ఏరియా 20వ, రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశం ఏరియాలోని ఎన్‌సీఓఏ క్లబ్‌లో నిర్వహించారు. వారు మాట్లాడుతూ గనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలపై చర్చించి, రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలని సూచించారు. భూగర్భగనుల్లో పనిచేస్తున్న యువ ఉద్యోగులకు రక్షణలో మెలకువలు నేర్పించాలన్నారు. పూర్తిస్థాయిలో రక్షణ చర్యలు చేపట్టిన తర్వాతే ఉత్పత్తిపై దృష్టి సారించాలని, గత ప్రమాదాలను గుణపాఠంగా తీసుకుని భవిష్యత్‌లో ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, సేఫ్టీ కమిటీ సభ్యులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. డీఎంఎస్ రాజ్‌కుమార్, కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, డీడీఎంఎస్ రాజీవ్ ఓంప్రకాశ్ వర్మ, కనకం ప్రేమ్‌కుమార్, కమల్‌చౌదరి, ఆర్జీ–2 జీఎం బి.వెంకటయ్య, రీజియన్ సేఫ్టీ జీఎం మధుసూదన్, రెస్క్యూ జీఎం శ్రీనివాస్‌రెడ్డి, సీఎంఓఏఐ నాయకులు పి.నర్సింహులు ఏరియా సేఫ్టీ అధికారి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

సింగరేణిలో జయశంకర్ సార్‌కు నివాళి



నివాళి అర్పిస్తున్న సింగరేణి డైరెక్టర్ సూర్యనారాయణ, కార్పొరేట్ సేఫ్టీ జీఎం శ్రీనివాస్

గోదావరిఖని: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి బుధవారం ఆర్జీ–2 ఏరియాలో నిర్వహించారు. సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ ఎల్వీ సూర్యనారాయణ, కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అలాగే ఆర్జీ–1 ఏరియాలో జీఎం లలిత్‌కుమార్ నివాళి అర్పించారు.

సింగరేణిలో నూతన గనులు ప్రారంభించాలి



మాట్లాడుతున్న సత్తయ్య

గోదావరిఖని: సింగరేణిలో నూతన గనులు ప్రారంభించి ఈ ప్రాంత యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆర్జీ–2 ఏరియా వకీల్‌పల్లి గనిలో బుధవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొంటేనే భవిష్యత్ ఉంటుందన్నారు. వేలం ద్వారా బొగ్గు గనులు పొందితే కేవలం 4శాతం ట్యాక్స్ మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తుందని, అదే పాత పద్ధతుల్లో వేలం లేకుండా గనులు కేటాయిస్తే రాష్ట్రానికి 14శాతం ట్యాక్స్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంలో పాల్గొని సింగరేణి గనులు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు వై.సారంగపాణి, పొన్నమనేని వేణుగోపాలరావు, గట్టు శ్రీనివాస్, యాదగిరి నరేశ్ పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు



యైటింక్లయిన్‌కాలనీ: గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న అధికారులు

యైటింక్లయిన్‌కాలనీ: కార్పొరేషన్ యైటింక్లయిన్ కాలనీ అల్లూరులోని అంగన్వాడీ సెంటర్‌లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. సీడీపీవో అలేఖ్య సూపర్‌వైజర్ మమతతో కలిసి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అంగన్వాడీ టీచర్లు అన్నపూర్ణ, స్వప్న, తార, సునీత పాల్గొన్నారు.

గోపాల్‌రావుపేటలో..

ధర్మారం: మండలంలోని గోపాల్‌రావుపేటలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం చేశారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షుడు ఇప్ప మల్లేశం ఆధ్వర్యంలో గోపాల్‌రావుపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ఇద్దరు విద్యార్థులకు అక్షరాభ్యాసం, పది మంది విద్యార్థులకు కుర్చీలు పంపిణీ చేశారు. డిస్ట్రిక్ట్ అడ్మిన్ సామ ఎల్లారెడ్డి, డిస్ట్రిక్ట్ పీఆర్‌వో తన్నీరు రాజేందర్, రీజనల్ చైర్‌పర్సన్ కామణి శ్రీనివాస్, జోనల్ చైర్‌పర్సన్ మునీందర్‌రెడ్డి, వీపీ1 కట్ట రమేశ్, కార్యదర్శి బూతగడ్డ రవి, ఈదుల శివకుమార్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ దుర్గం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతం వేడుకలు

పాలకుర్తి: మండల కేంద్రంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణులకు సామూహిక సీమంతం వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ మండల సూపర్‌వైజర్ విజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు పూలు, పండ్లు అందజేశారు. అదేవిధంగా చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, స్వరూప, రజిత, స్రవంతి, రత్నకుమారి పాల్గొన్నారు.